ములుగురూరల్: జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయుధపూజ చేస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క

ఏటూరునాగారం: శమీపూజ నిర్వహిస్తున్న భక్తులు

చిట్యాల: పోలీస్‌స్టేషన్ వద్ద జమ్మిపూజలో పాల్గొన్న సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై శ్రావణ్‌కుమార్

ఏటూరునాగారం: దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ, ఎస్సైలు

గోవిందరావుపేట: చల్వాయిలో దుర్గామాత శోభాయాత్రలో మహిళల కోలాటం

మిన్నంటిన దసరా సంబురాలు

ములుగురూరల్: ములుగులో రావణాసుర ప్రతిమకు నిప్పంటిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్, కమిటీ సభ్యులు

- భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో, ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా విజయదశమి వేడుకలు
- పలుచోట్ల దశకంఠుడి ప్రతిమ దహనం
- ఆకాశంలో తారాజువ్వల కనువిందు
- ఆలయాల్లో జమ్మి చెట్లు, ఆయుధ పూజ
- వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర
- దేవీ నవరాత్రి ఉత్సవాలు పరిసమాప్తం


కృష్ణకాలనీ: భూపాలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ములుగులో దహనమవుతున్న రావణసుర ప్రతిమ

కృష్ణకాలనీ: భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో దహనమవుతున్న రావణుడి ప్రతిమ

గోవిందరావుపేట: దహనమవుతున్న రావణాసురుడి ప్రతిమ

వెంకటాపూర్: జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

మంగపేట: కమలాపురంలో దుర్గామాతను నిమజ్జనానికి తీసుకెళ్తున్న కమిటీ బృందం

మల్లూర్: కొయ్యూరు పీఎస్‌లో ఆయుధ పూజ..

కృష్ణకాలనీ/ములుగురూరల్/ చిట్యాల/ రేగొండ/ కాటారం/ మల్హార్/ గోవిందరావుపేట/ గణపురం/ వెంకటాపూర్/ కన్నాయిగూడెం/ వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 13: ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో దసరా ఉత్సవాలు మిన్నంటాయి. గ్రామ గ్రామాన విజయ దశమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సంప్రదాయం ప్రకారం వేడుకలు జరుపుకొన్నారు. ఉదయమే ఇంటిల్లిపాది ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, దైవ దర్శనాలు చేసుకొన్నారు. అనంతరం ఇంట్లో విందుభోజనాలు చేసి బంధువులకు మిత్రులకు స్వీట్లు పంపిణీ చేశారు. పరస్పరం అలయ్ బలయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఆయుధ పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ కూడలి వద్ద రామ్‌లీలా (రావణాసుర వధ) నిర్వహించి, జమ్మిచెట్టు వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం కోసం గ్రామ శివారులకు కుటుంబ సమేతంగా వెళ్లి వీక్షించారు. దసరా సందర్భంగా దేవాలయాలు, దుర్గామాత మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని భక్తి పారవశ్యంతో మునిగితేలారు. దేవీనవరాత్రోత్సవాలు పరిసమాప్తం కాగా చివరి రోజు దుర్గాదేవి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలు, అలంకారాల్లో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. శోభాయాత్రలో మహిళలు కోలాటాలు, దాండియా నృత్యాలు ప్రదర్శించారు. అనంతరం కాళేశ్వరం గోదావరి నదిలో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో, ములుగులో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్క ఆయుధ పూజ చేశారు. జిల్లా కేంద్రంలో భారీ రావణాసుర ప్రతిమను ఏర్పాటు చేశారు.

ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు రావణాసుర ప్రతిమకు నిప్పు అంటించారు. భూపాలపల్లిలో దసరా వేడుకల్లో యూట్యూబ్ ఫేమ్స్, సింగర్స్ నాటకాలు, మిమిక్రీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు 40 ఫీట్ల ఎత్తు రావణుడి విగ్రహానికి నిప్పంటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రతివార్డులో బతుకమ్మ విగ్రహాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని రూ. 400 కోట్లతో రింగ్‌రోడ్డు, రూ. 12.50 కోట్లతో ఆలయ నిర్మాణం, రూ. 60కోట్లతో కోటంచకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా దవాఖానకు త్వరలో సూపర్ స్పెషాలిటీ సేవలు తీసుకొస్తానని, ఈనెల 19న వైద్యారోగ్య శాఖ మంత్రి వస్తాని, పలు అభివృద్ధి పనులనకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ములుగు మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లిలో గ్రామ ఆచారం ప్రకారం దసరా పండుగ వేడుకల్లో ముస్లిం జెండాను హిందూ, ముస్లింలు కలిసి ఎగురవేశారు. అనంతరం బొడ్రాయి వద్ద సోరకాయ కొట్టి గొర్రె పిల్లను బలిచ్చారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
దుర్గామాతకు పూజలు చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, అక్టోబర్ 13: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం స్వగ్రామమైన ధన్వాడలో దత్తాత్రేయస్వామి ఆలయంలో దుర్గాదేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధన్వాడ –గోపాల్‌పూర్ మీదుగా బూడిదపల్లి వరకు రూ.3 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు ఉన్నారు.

దేవాదుల ఎత్తిపోతలలో మరో మోటర్ ఆన్

కన్నాయిగూడెం, అక్టోబర్ 13: మండలంలోని దేవాదుల ప్రాజెక్టులో ఫేస్–3లోని రెండు మోటర్లతో గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతుండగా, ఆదివారం మరో మోటర్‌ను ఆన్ చేశారు. మూడు మోటర్ల ద్వారా రోజుకు 875 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ పుట్టినరోజు వేడుకలు

భూపాలపల్లి రూరల్: టీబీజీకేఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సంఘం నాయకులు

చిట్యాల: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గణపురం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల/రేగొండ/ టేకుమట్ల / గణపురం/భూపాలపల్లి రూరల్/ అక్టోబర్ 13: శాసనసభ మాజీ స్పీకర్, శాసనమండలి పక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పుట్టినరోజు వేడుకలను ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిట్యాల మండల కేంద్రంతోపాటు, జడలపేట, అందుకుతండాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధుసూదనాచారి ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల రమేశ్, జన్నె యుగేంధర్, పువ్వాటి హరికృష్ణ, వీణవంక శ్రీదేవి, బోళ్ల చందు, ఉప్పుల కిరణ్, జీ కిరణ్, సంఘ రాజేందర్, బీరాజు, ఏ కల్యాణ్‌సింగ్ పాల్గొన్నారు. రేగొండలో బీఆర్ఎస్ మండల నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. గోపు భిక్షపతి, సూర నర్సంగరావు, సదయ్య, నాగరాజు ఉన్నారు. టేకుమట్ల మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సిరికొండ మధుసూదనాచారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్, పోతనవేణి ఐలయ్య, నాయకులు బొడ్డు సదానందం, బిల్లకంటి ఉమేందర్ రావు, నేరెళ్ల శ్రీనివాస్, చేరాలు, వెలిశెట్టి సురేశ్, మహేశ్, జెట్టి మహేందర్, జక్కుల కిరణ్, మారం లింగారెడ్డి పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, రత్నం రవి, కట్ల శంకరయ్య, తంగెళ్లపెల్లి వెంకట్, ఎస్ కార్తీక్, ఏ తిరుపతి, పీ రామకృష్ణ, టీ సాయి, చెల్పూర్‌లో పార్టీ జిల్లా నాయకుడు కోల రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా పీ రవీందర్, జీ రామ్‌నరసయ్య, భరత్ కుమార్ పాల్గొన్నారు. భూపాలపల్లిలోని కుందూరుపల్లి, టీబీజీకేఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు కేక్‌లు కట్ చేశారు. స్వీట్లు పంచి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్సీ చేసిన సేవలు కొనియాడారు. టీబీజీకేఎస్ నాయకులు సదానందం, సమ్మయ్య, మధు, మల్లారెడ్డి, నరేశ్, సురేశ్, రామచందర్, సాంబయ్య, బాబు, వెంకట్రాజం, గోవర్ధన్, నరేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రామప్పలో పర్యాటకుల సందడి

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వెంకటాపూర్, అక్టోబర్ 13: మండల పరిధి పాలంపేటలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులతో సందడిగా మారింది. తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి పర్యాటకులు, అధికారులు, రాజకీయ నాయకులు సందర్శించగా ఆలయ అర్చకులు హరిశ్శర్మ, ఉమాశంకర్ ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశేషాలను టూరిజం గైడ్స్ తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. శిల్పాలను ఫొటోలు తీసుకుంటూ, సెల్ఫీలు దిగుతూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేస్తూ ఆహ్లాదంగా గడిపారు. ఆస్ట్రియాకు చెందిన పర్యాటకులు రామప్పను సందర్శించగా ఇండియా టూరిజం గైడ్ సాయినాథ్ వివరించారు. అదేవిధంగా రామప్ప దేవాలయంపై శనివారం హరివిల్లులా ఏర్పడిన ఇంద్రధనస్సు ఆకట్టుకున్నది. పర్యాటకులు ఫొటోలు, సెల్ఫీలు దిగారు.

ట్రాక్టర్, కారు ఢీ.. తప్పిన ప్రమాదం

వాజేడు, అక్టోబర్13: మండలంలోని జగన్నాథపురం హన్‌మన్ సెంటర్ వద్ద వాజేడుకు వెళ్తున్న ట్రాక్టర్, చర్ల నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్తున్న కారు అతివేగంతో శనివారం ఢీకొన్నాయి. దీంతో కారు ముందుభాగం దెబ్బతిన్నగా ట్రాక్టర్ ఇంజిన్ రెండు ముక్కలైంది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కావడంతో 108వాహనంలో వాజేడు పీహెచ్‌సీకి తరలించారు.

విద్యార్థులకు మంత్రి సీతక్క సన్మానం

ములుగురూరల్, అక్టోబర్ 13: నీట్‌లో ఉత్తమ ప్రతిభ చాటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీట్లు సాధించిన అన్నంపల్లి గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులను రాష్ట్ర మంత్రి సీతక్క శనివారం ములుగులో శాలువాలతో సత్కరించారు. పోరిక సూరజ్ (భూపాలపల్లి), పోరిక సభపతిసొరజ్ అభయానంద్, రామగుండం, పోరిక సాయిరాం, సిరిసిల్ల, పోరిక కల్యాణి కరీంనగర్‌లోని ప్రతిభ మెడికల్ కాలేజీలో సీట్లు సాధించగా వారిని మంత్రి అభినందించారు. జిల్లాలోని విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకొని చదువులో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు సమ్మయ్య, దేవ్‌సింగ్, కుల పెద్దలు పోరిక మోహన్‌లాల్, పీ రఘు, ఎల్ రమేశ్, జీ రామ్‌దేవ్, బీ చందర్, పీ సారయ్య, ఎస్ రాజు, పీ హిమమధుర్ పాల్గొన్నారు.

విషజ్వరంతో వృద్ధురాలి మృతి

మల్లికాంబ(ఫైల్)

ములుగురూరల్, అక్టోబర్ 13: విషజ్వరంతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని జంగాలపల్లిలో ఆదివారం జరిగింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లికాంబ(70) మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నది. ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లికాంబ మృతి చెందినట్లు వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మంగపేట అక్టోబర్13: మండలంలోని వాడగూడెం మెయిన్ రోడ్డుపై రెండు బైక్‌లు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. బుచ్చంపేటకు చెందిన సమ్మయ్య, రవి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకకు బైక్‌పై వెళ్తుండగా వాడగూడెం సమీపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో మరో బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సమ్మయ్య, రవి, రమణక్కపేటకు చెందిన సతీశ్‌కు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన సమ్మయ్య, రవిని వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

గుమ్మడిదొడ్డిలో బతుకమ్మ నిమజ్జనం

వాజేడు, అక్టోబర్13: మండలంలోని గుమ్మడిదొడ్డిలో దసరా పండుగ నేపథ్యంలో శనివారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా ముస్తాబు చేసిన బతుకమ్మలను మహిళలు పేర్చి ఆడిపాడారు. ఆదివారం చీకుపల్లి(బొగత)వాగులో నిమజ్జనం చేశారు.

బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

అదుపుతప్పి బైక్ బోల్తా..

వ్యక్తికి తీవ్ర గాయాలు

మహాదేవపూర్, అక్టోబర్ 13: బైక్ అదుపుతప్పి బోల్తా పడగా వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి ఎల్ అండ్‌టీ రోడ్డులో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సుందరశాల గ్రామానికి చెందిన ప్రశాంత్ అత్తగారి ఇంటికి బైక్‌పై సూరారం వెళ్తుతుండగా బ్రాహ్మణపల్లి సమీపంలో బైక్ అదుపుతప్పి గుంతలో పడిపోవడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. సానిక రైతులు గమనించి 108 వాహనం కోసం ఫోన్ చేయగా, వాహనాలు అందుబాటు లేవని, గంటసేపు ఆగాలని చెప్పడంతో క్షతగాత్రున్ని ట్రాక్టర్‌లో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీకి సన్మానం

బాలాజీని సన్మానిస్తున్న సంతోషినాయక్

కృష్ణకాలనీ, అక్టోబర్ 13: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన అసిస్టెంట్ డైరెక్టర్ (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఇండియా)గా ఉద్యోగం పొందిన అజ్మీరా బాలాజీని ఆదివారం సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్ మెమెంటో అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ ఇంటర్వ్యూలో దేశవ్యాప్తంగా 11 మందికి ఉద్యోగాలు రాగా, అందులో తెలంగాణ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అజ్మీరా బాలాజీ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా సంతోష్‌నాయక్ మాట్లాడుతూ అతి పెద్ద ఉద్యోగం సాదించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ జ్యోతిమాన్ సింగ్, ఉపసర్పంచ్ భూక్యా గోపినాయక్, సేవాలాల్, మాజీ సర్పంచ్ జైపాల్, తండా నాయకుడు గద్దర్, జవర్‌లాల్, గోపి నాయక్, వైద్యులు కుమార్, రాజన్న, నెహ్రూ, నవీన్, రవీందర్ క్రాంతీరం పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే వెంకట్రావు

రూ.50వేలు, షీల్డ్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్13: క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిచేందుకు దోహదపడుతాయని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాఫర్ క్రీడా మైదానంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విజేత జట్టుకు రూ.50 వేల నగదు, షీల్డ్‌తోపాటు రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.30వేలు, షీల్డ్, 3వ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.15వేలను అందజేశారు. కార్యక్రమంలో సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చీడెం రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మధు

మహాదేవపూర్, అక్టోబర్ 13: మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ అంగజాల రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, మండల యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, మహేశ్, వెన్నంపల్లి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టీయూఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆయుబుద్దీన్

ఆయుబుద్దీన్

మహాదేవపూర్, అక్టోబర్ 13: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన ఎండీ ఆయుబుద్దీన్ నియమితులయ్యారు. చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి న్యాయం చేస్తానని ఆయుబుద్దీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయుబుద్దీన్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

భూమిపూజలో పాల్గొన్న లక్ష్మీనర్సింహారావు, నాయకులు

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

ఏటూరునాగారం, అక్టోబర్ 13: మండల కేంద్రంలోని వైజంక్షన్‌లో సుమారు 35 అడుగుల ఎత్తుతో హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠించేందుకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ఆధ్వర్యంలో ఆదివారం భూమిపూజ చేశారు. పూజలో కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, గండపల్లి నర్సయ్య, తాండ్ర మొండయ్య, దడిగల సమ్మయ్య, బోడ రమణయ్య, కాకులమర్రి భాస్కర్‌రావు పాల్గొన్నారు.

లబ్ధిదారులను ఎంపిక చేయాలి

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 13: పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని గొండ్వాన సంక్షేమ పరిషత్(జీఎస్‌పీ) కార్యనిర్వాహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. ఆదివారం బెస్తగూడెంలోని కుమ్రంభీం కాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ సరైనది కాదని, ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పీసా గ్రామసభలకే ఉంటాయన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏజెన్సీ ప్రాంతంలో ఈ జీవోలో మార్పులు పీసా చట్టానికి అనుగుణంగా మార్చాలని కోరారు. పాయం కృష్ణ, కార్యకర్తలు తాటి లక్ష్మయ్య, మనోజ్, రాజేశ్, శ్రీను పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-000

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED HOSPITAL STAFF

★PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

SHUTTERS FOR SALE

★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్: 8686778662.
NTW-326423

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565